క్లుప్తంగా

అందుబాటులో పశుగ్రాసం విత్తనాలు

చిలుకూరు : చిలుకూరు పశువైద్యశాలలో సబ్సిడీపై గడ్డి జొన్న (పశుగ్రాసం) విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల పశువైద్యాధికారి వీరారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5 కేజీల సంచికి సబ్సిడీ పోను రూ. 123.50 చెల్లించాలని తెలిపారు. పశుగ్రాసం విత్తనాలు అవసరమున్న రైతులు పశువైద్యశాలలో సంప్రదించాలని కోరారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన


రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు, అధికారులు

పాలకవీడు : మండలంలోని జాన్‌పహాడ్ గ్రామం నుంచి కృష్ణానదిపై నిర్మాణంలో ఉన్న సాగు నీటి లిఫ్ట్ పంప్‌హౌస్ వరకు రూ.3 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సోమవారం శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు, నీటి పారుదల శాఖ ఏఈ వీరబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగయ్య, జ్యోతి, శ్రీనివాసరావు, బాలసైదా, కోటయ్య, శేషు తదితరులు పాల్గొన్నారు.

స్వేరో మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రావు


శ్రీనివాస్‌రావుకు నియామకపత్రం అందజేస్తున్న విజయనిర్మల

చిలుకూరు : స్వేరో చిలుకూరు మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మల్లెపంగు శ్రీనివాస్‌రావు (శోభన్‌బాబు) నియమితులయ్యారు. సోమవారం చిలుకూరులో స్వేరో జిల్లా అధ్యక్షురాలు విజయనిర్మల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో శ్రీనివాస్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అమలుకాని హామీలతో అందలమెక్కిన కాంగ్రెస్


మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ : అమలుకాని హామీలతో కాంగ్రెస్ పార్టీ అందలమెక్కిందని మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని కరక్కాయలగూడెంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయకుండా, రైతు భరోసా అందరికీ ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. సమావేశంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కీత కృష్ణమోహన్, మాజీ సర్పంచ్ కీత జయమ్మధన మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పెండెం శ్రీనివాస్‌గౌడ్

గరిడేపల్లి : ప్రతిఒక్కరూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలని మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్ కోరారు. సోమవారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో చెనగాని వెంకట నరసయ్య సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, చింతకాయల సైదులు, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిన్నగాని మహేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

డయాబెటిస్ వైద్య శిబిరం


శిబిరంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రజలు

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిస్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 130 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించారు. బీపీ చెక్ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, సభ్యులు బట్టు మధు, చల్లా ప్రభాకర్‌రెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, కందిబండ శ్రీనివాస్‌రావు, పూర్ణచంద్రారెడ్డి, కర్రి సూర్యనారాయణరెడ్డి, కోటేశ్వర్‌రావు, జిలకరాజు శ్రీను, కోటేశ్వర్‌రావు, వెంకన్న, రాంరెడ్డి ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో సోమవారం రంజాన్ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణాలు, గ్రామాల్లో గల ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. అల్లా దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్


కోదాడ : సాలర్‌జంగ్‌పేటలోని ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


నడిగూడెంలో ఈద్గా వద్ద ముస్లింలు


కోదాడ : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


హుజూర్‌నగర్‌రూరల్ : లింగగిరిలో..


మునగాలలోని ఈద్గా వద్ద..


మఠంపల్లిలో వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు


హుజూర్‌నగర్‌లోని ఈద్గా వద్ద ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు


నేరేడుచర్ల పట్టణంలోని ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


అనంతగిరి : లకారంలోని ఈద్గా వద్ద..


మేళ్లచెరువులో..


గరిడేపల్లి : పొనుగోడులో..


మునగాల : జగన్నాథపురంలో..


చిలుకూరు : బేతవోలులో..


చిలుకూరు : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎంపీపీ, నాయకులు


మునగాల : మాధవరంలో..

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం


సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సత్యనారాయణ

గరిడేపల్లి : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కీతవారిగూడెంలో ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి పీఏసీఎస్ గోదాం వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళగిరి కృష్ణ, ముత్తినేని సుబ్బయ్య, చింతకాయల సైదులు యాదవ్, ముత్తినేని సురేష్, బాల్‌దూరి అంజయ్య, ముత్తినేని సోమయ్య, సైదాహుస్సేన్, పెద్ద మట్టయ్య, అంజయ్య, నరసయ్య, మహేష్, వెంకటేశ్వర్లు, మీరా, కోటేశ్వరరావు, సైదానాయక్, ఉపేందర్, వెంకటనరసయ్య, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న సనా కళాశాల యాజమాన్యం

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం వద్ద గల మసీదులో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం విద్యార్థులకు, స్థానిక ముస్లింలకు నెల రోజుల పాటు కోదాడ సనా కళాశాల యాజమాన్యం సహార్ భోజనాలు ఏర్పాటు చేశారు. కాగా, నెలరోజులు వంట చేసిన వారికి, పని వారికి సోమవారం కళాశాల యాజమాన్యం దుస్తులు అందజేసి సన్మానించారు. నవమన్, అఫ్రోజ్, అహ్మద్, అహ్మద్ మౌళానానద్వి, నిజాం, మాస్టర్ మున్నా, హసర్, జబ్బార్ ఉన్నారు.

విద్యార్థులు సేవాగుణం అలవర్చుకోవాలి

సూర్యాపేటటౌన్ : ప్రతి విద్యార్థి సేవాగుణం అలవర్చుకోవాలని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశులు అన్నారు. సోమవారం ఎస్వీ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో ప్రారంభించిన ఎన్ఎస్ఎస్ క్యాంప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు గ్రామంలోని ప్రజలకు నీటి పొదుపుపై, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మధు, సజన, విద్యార్థులు శ్రీవల్లి, భార్గవి పాల్గొన్నారు.

అలరించిన బాలనాగమ్మ నాటకం


బాలనాగమ్మ నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

గరిడేపల్లి : ఉగాది పండుగను పురస్కరించుకుని గరిడేపల్లి మండలంలోని పొనుగోడులో కీ.శే బత్తిని వెంకటప్పయ్యగౌడ్, బత్తిని సర్కార్ పిచ్చయ్యగౌడ్ జ్ఞాపకార్థం స్థానిక శ్రీవెంకటలక్ష్మీప్రణతి నాట్య కళామండలి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు ప్రదర్శించిన బాలనాగమ్మ పద్యనాటకం ఆద్యంతం అలరించింది. మాయలఫకీర్ మాయాజాలం, కార్యవర్ధి, బాలవర్ధిల పద్యాలు, తలారి రాముడు, తిప్పడు, లచ్చి, మంజరిల హాస్యపు సన్నివేశాలతో బాలనాగమ్మ, సంగు, బసవేశ్వరుడు, తదితర పాత్రలతో నాటకం అలరించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సీనియర్ కళాకారులు, నంది అవార్డు గ్రహీతలైన కళాకారులు నాటకంలో తమ పాత్రలలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కళాకారులను కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ప్రముఖ హార్మోనిస్టు వినాయరాజు దర్శకత్వంలో ప్రదర్శించిన ఈ నాటకాన్ని నియోజకవర్గ కళాకారుల సంఘం అధ్యక్షుడు బోనగిరి ప్రకాష్‌బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఇంటలిజన్స్ ఏఎస్ఐ బత్తిని అంజయ్యగౌడ్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బత్తిని చంద్రయ్యగౌడ్, కొమరాజు లక్ష్యాది, మారుతిగౌడ్, కళాకారులు ప్రకాష్‌బాబు, షేక్ సైదులు, బీవీ రామారావు, ధర్మయ్యగౌడ్, రాజు, శివశంకరాచారి, కృష్ణారావు, జగ్గయ్య, నజీర్, వీరమణి, అశ్విని, శాంతి తదితరులు పాల్గొన్నారు.

15 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపైకి..


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

మునగాల : మండలంలోని తాడువాయిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008– 09 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. పదిహేను ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు పాండురంగాచారి, పాషా, ఆనంద్ కిశోర్, సుబ్రహ్మణ్యంను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునగాల ఎంపీఓ గుండెపోటుతో మృతి


దార శ్రీనివాస్

మునగాల : మునగాల మండల పంచాయతీ అధికారి(ఎంపీఓ)గా విధులు నిర్వర్తిస్తున్న దార శ్రీనివాస్(53)సోమవారం గుండెపోటుతో మృతిచెందారు. శ్రీనివాస్ సోమవారం మండలంలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి జావీద్ ఆహ్వానం మేరకు చిలుకూరు మండలం జెర్రిపోతులగూడెంలో రంజాన్ వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్లారు. భోజనం అనంతరం బాత్‌రూమ్‌కు వెళ్లిన శ్రీనివాస్ గుండెపోటుకు గురికావడంతో పంచాయతీ కార్యదర్శులు హుటాహుటిన కారులో కోదాడకు తరలించారు. కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీనివాస్ స్వస్థలం హుజూర్‌నగర్ కాగా కోదాడలో స్థిరనివాసం ఉంటున్నారు. ఎంపీఓ శ్రీనివాస్ మృతి పట్ల ఎంపీడీఓ కె.రమేష్ దీనదయాళ్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, పలువురు పంచాయతీ కార్యదర్శులు సంతాపం ప్రకటించారు.

మసీద్ కమిటీ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురంలో గల మసీద్ నూతన కమిటీని సోమవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్.రహీం, ఉపాధ్యక్షుడిగా షేక్.రంజాన్, కోశాధికారిగా షేక్.రహీం, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె.రహీం, పది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యాకూబ్ అలీఖాన్, షేక్.నజీర్, ఫిరోజ్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్ మృతిపై విచారణ జరపాలి


వెలిదండలో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

గరిడేపల్లి : క్రైస్తవ మత ప్రబోధకుడు పగడాల ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలని పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా మీడియా కన్వీనర్ పాస్టర్ జె.జె సామ్యూల్‌సన్ కోరారు. సోమవారం మండలంలోని వెలిదండ గ్రామంలో ఐక్య క్రైస్తవుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో క్రైస్తవ మందిరాలకు, పాస్టర్లకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సాంబయ్య, కాశయ్య, ఎల్లయ్య, మోటం శ్రీను, కాంపాటి సుధాకర్, జ్యోతి, ఉష, మల్లమ్మ, పిచ్చమ్మ, జయమ్మ, భాగ్యమ్మ, సాలమ్మ, వీరస్వామి, సుదర్శన్, పురుషోత్తం, మానస, రాజేష్, బాలాజీ, సాత్విక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నియంత పోకడలకు వ్యతిరేకంగా పోరాడుదాం

సూర్యాపేట అర్బన్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పట్ల నియంతలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన సూర్యాపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయడాన్ని నిరసిస్తూ ఆదివారం ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు దాడి చేస్తూ అరెస్ట్ చేయడాన్ని ఖండించాలన్నారు. పీడీఎస్‌యూ నాయకులు వంటికొమ్ము నగేష్, విజయ్, అరుణ్, నితిన్, రాజు పాల్గొన్నారు.

అరడుగు లోతులోనే తాగునీటి పైప్‌లైన్

- వాహనాల రాకపోకలతో నిత్యం పగులుతున్న పైపులు


నయానగర్‌లో తక్కువ లోతులో ఏర్పాటు చేసిన పైప్‌లైన్

కోదాడ : మున్సిపల్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు సమయంలో పర్యవేక్షణ కొరవడడంతో కాంట్రాక్టర్లు కేవలం అరడుగు లోతులోనే పైప్‌లైన్ వేయడం, వాహనాలు వెళ్లినప్పుడు ఆ పైప్‌లైన్ పగిలిపోయి లీకేజీలు కావడం సర్వసాధారణమైంది. కోదాడ పట్టణంలోని నయానగర్ 13వ వార్డులోని నాలుగు రోడ్ల కూడలిలో వేసిన పైపులైన్ కేవలం అరడుగు లోతులోనే ఉంది. ఇక్కడ నుంచి వాహనాలు వెళ్లినప్పుడు మూల మీద ఉన్న పైప్‌లైన్ పగిలిపోతోంది. వారం పదిరోజులకు ఒకసారి ఇక్కడ పైప్‌లైన్ పగిలి లీకేజీలు అవుతుండడంతో తాగునీరు వృథా అవుతోంది. పైపులు పగులుతున్న ప్రతిసారి మున్సిపల్ అధికారులు, సిబ్బంది తూతూ మంత్రంగా మరమ్మతులు చేపడుతున్నారని, పైప్‌లైన్‌ను లోతులో వేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

‘ఒకే దేశం ఒకే ఎన్నిక’తో ఆర్థిక వ్యవస్థ మెరుగు


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు

నేరేడుచర్ల : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా ఇన్‌చార్జ్ సాతులూరి హనుమంతరావు అన్నారు. సోమవారం నేరేడుచర్లలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకే దేశం ఒకే ఎన్నిక కోసం కేంద్ర ప్రభుత్వం మేధావులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అంశంపై బీజేపీ కార్యకర్తలు ఓటర్లకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, నాయకులు పార్థనబోయిన విజయ్‌కుమార్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ఆకుల జగతయ్య, తాళ్ల నరేందర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, రమేష్, రామ్మూర్తి, అశోక్, నాగేశ్వర్‌రావు, సతీష్, శంకర్‌రెడ్డి, నాగయ్య తదితరులున్నారు.

ఆశించిన దిగుబడి వచ్చినా.. ధరపై నిరాశే


పాలకవీడులో ధాన్యాన్ని మిల్లుకు తరలిస్తున్న రైతు

పాలకవీడు : మండలంలో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుత యాసంగి సీజన్‌లో మండల వ్యాప్తంగా సుమారు 24 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా మొత్తం సన్న రకం సాగు చేపట్టినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. కాగా, రైతులు యంత్రాలతో వరి కోత కోసిన వెంటనే పచ్చి ధాన్యాన్ని మిర్యాలగూడెం పరిధిలోని రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. ఎకరాకు 40 నుంచి 45 బస్తాల దిగుబడి వస్తోందని కానీ మిల్లర్లు రూ.2350 నుంచి రూ.2400 మాత్రమే ధర చెల్లిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ధాన్యానికి క్వింటాకు రూ.2700 ధర చెల్లించిన మిల్లర్లు ఈ సీజన్‌లో దోచుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. దిగుబడులు ఆశాజనకంగా ఉన్నా ధర తగ్గడల నిరాశ కలిగిస్తోందని అంటున్నారు.